క్లుప్తంగా

నేడు డబుల్ బెడ్‌రూం ఇళ్లు ప్రారంభం



తట్టిఅన్నారంలో నిర్మించిన డబుల్ బెడ్‌రూం ఇళ్లు

హయత్‌నగర్: అబ్దుల్లాపూర్ మెట్ మండలంలోని అత్తిగూడ, తట్టిఅన్నారం, తిమ్మాయిగూడ గ్రామాల పరిధిలో జీహెచ్ఎంసీ నిర్మించిన డబుల్‌బెడ్ ఇండ్లను గురువారం ప్రారంభినున్నట్లు అధికారులు తెలిపారు. అత్తిగూడలోని 432 ఇళ్లను మంత్రి పట్నం మహేందర్ రెడ్డి, తట్టిఅనారంలోని 1,268 గృహాలను హోం మంత్రి మహమూద్ అలీ, తిమ్మాయిగూడలోని 600 ఇళ్లను మేయర్ గద్వాల విజయలక్ష్మి లబ్ధిదారులకు అందివ్వనున్నారు. ఈ మేరకు గ్రేటర్ అధికారులు ఏర్పాట్లను పరిశీలించారు.

నాభిశిలకు అభిషేకం



బొడ్రాయికి అభిషేకం చేస్తున్న గ్రామస్తులు

మంచాల: మండలంలోని చిత్తాపూర్ గ్రామంలో కృష్ణా నది జలాలతో బొడ్రాయి (నాభిశిల) అభిషేకం బుధవారం నిర్వహించారు. స్థానిక సర్పంచ్ నాగరాజ్ గౌడ్ ఆధ్వర్యంలో నిర్వహించిన ఈ కార్యక్రమంలో గ్రామ పంచాయతీ కార్యదర్శి రాజ్‌కుమార్, వార్డు సభ్యులు శ్రీనివాస్, స్థానిక నాయకులు పెద్దిరాజ్, మండల మహిళ సమాఖ్య అధ్యక్షురాలు వాణి, వీఓఏ శివరాణి, గ్రామస్తులు పాల్గొన్నారు.

సాయిచంద్ సేవలు చిరస్మరణీయం



సాయిచంద్ జయంతి వేడుకలో జైపాల్‌యాదవ్, నాయకులు

కడ్తాల్: తెలంగాణ ఉద్యమ గాయకుడు, రాష్ట్ర గిడ్డంగుల కార్పొరేషన్ చైర్మన్ సాయిచంద్ అందించిన సేవలు చిరస్మరణీయమని ఎమ్మెల్యే జైపాల్‌యాద్ కొనియాడారు. బుధవారం మండల కేంద్రంలో బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సాయిచంద్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా సాయిచంద్ చిత్రపటానికి ఎమ్మెల్యేతో పాటు, పార్టీ ప్రజాప్రతినిధులు, నాయకులు పూలమాలలు వేసి ఘన నివాళులర్పించారు. తెలంగాణ ఉద్యమంలో ఆయన చేసిన సేవలను గుర్తుచేసుకున్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ విజితారెడ్డి, సర్పంచ్ లక్ష్మీనర్సింహారెడ్డి, రైతుబంధు జిల్లా సభ్యుడు శ్రీనివాస్‌రెడ్డి, మార్కెట్ డైరెక్టర్ లాయక్‌అలీ, నాయకులు మహేశ్, బిక్షపతి, నర్సింహ, రాంచంద్రయ్య, శ్రీను. జంగయ్య, సురేశ్ తదితరులు ఉన్నారు.

బీటీ పనులు ప్రారంభం



బీటీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న రవీందర్ రెడ్డి తదితరులు

తుర్కయంజాల్: వార్డు అభివృద్ధే ధ్యేయంగా పనిచేస్తున్నానని పురపాలక సంఘం పరిధిలోని ఇంజాపూర్ 14వ వార్డు కౌన్సిలర్ రవీందర్ రెడ్డి తెలిపారు. బుధవారం దుర్గా నగర్ మెయిన్ రోడ్డు నుంచి దుర్గా హోమ్స్ కమాన్ వరకు చేపట్టనున్న బీటీ రోడ్డు పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రూ. 13 లక్షల వ్యయంతో ఈ రోడ్డు పనులు చేపడుతున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉప సర్పంచ్ గోపాల్ రెడ్డి, అభయాంజనేయ స్వామి దేవస్థానం చైర్మన్ బుచ్చయ్య గౌడ్, బీఆర్ఎస్ పార్టీ నాయకులు నరసింహరెడ్డి, కృష్ణారెడ్డి, బలరాంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఉత్సవాలకు విరాళం



విరాళం అందజేస్తున్న వెంకటేశ్‌గుప్తా

కడ్తాల్: మండల కేంద్రంలో హనుమాన్ యూత్ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వినాయక మండపంలో జెడ్పీటీసీ దశరథ్‌నాయక్, సింగిల్‌విండో చైర్మన్ వెంకటేశ్‌గుప్తా బుధవారం ప్రత్యేక పూజలు జరిపారు. ఈ సందర్భంగా గంప లక్ష్మయ్య చారిటబుల్ ట్రస్ట్ ద్వారా ట్రస్ట్ చైర్మన్ వెంకటేశ్‌గుప్తా నిర్వాహకులకు రూ.25 వేలు విరాళం అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ ఆనంద్, రైతుబంధు మండల అధ్యక్షుడు వీరయ్య, ఎంపీటీసీ గోపాల్, ఉప సర్పంచ్ రామకృష్ణ, నాయకులు చందోజీ, బిక్షపతి, జహంగీర్ అలీ, వెంకటేశ్, నర్సింహ ఉన్నారు.

అభివృద్ధి, సంక్షేమం రెండు కళ్లు

- అన్ని వర్గాల సంతోషమే ప్రభుత్వ లక్ష్యం
- ప్రతిపక్షాలను ప్రజలు విశ్వసించడం లేదు
- లబ్ధిదారులకు గృహలక్ష్మి
- ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి



బాధితులకు చెక్కులు అందజేస్తున్న ఎమ్మెల్యే., ఎంపీపీ తదితరులు

యాచారం: అన్ని వర్గాల సంక్షేమం కోసం బీఆర్ఎస్ సర్కార్ కృషి చేసోందని, రాష్ట్రంలో ప్రతిపక్షాలను ప్రజలు విశ్వసించడం లేదని ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి పేర్కొన్నారు. మార్చి నెలలో మంతన్‌గౌరెల్లి, కేసీతండా గ్రామాల్లో వడగళ్ల వలన 621 రేకుల ఇళ్లకు రంధ్రాలు పడి దెబ్బతిన్నాయి. అయితే ఎమ్మెల్యే ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిహారాన్ని మంజూరు చేయించారు. బుధవారం మంతన్‌గౌరెల్లి గ్రామ పంచాయతీ కార్యాలయంలో బాధితులకు రూ.53.11 లక్షల పరిహారం చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా కిషన్‌రెడ్డి మాట్లాడుతూ వడగళ్ల వల్ల ఇళ్లు దెబ్బతిన్న బాధితులకు గతంలో ఎప్పుడు పరిహారం అందలేదని, తానే స్వయంగా ఆర్థిక మంత్రి హరీశ్‌రావుతో ప్రత్యేకంగా మాట్లాడి నిధులు మంజూరు చేయించినట్లు తెలిపారు. త్వరలో గ్రామంలోని పేదలందరికి గృహలక్ష్మి పథకం కింద ఇళ్లు మంజూరు చేయిస్తానని తెలిపారు. ఇబ్రహీంపట్నం నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమమే లక్ష్యంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. అర్హులైన వారికి పింఛన్లు, రేషన్ కార్డులు, గృహలక్ష్మి, బీసీబంధు, దళితబంధు పథకాలను అందిస్తున్నట్లు తెలిపారు. అభివృద్ధి, సంక్షేమం బీఆర్ఎస్‌కు రెండు కళ్లు అని వ్యాఖ్యానించారు.

కిషన్‌రెడ్డికి విజ్ఞప్తి

గృహలక్ష్మి, బీసీబంధు, దళితబంధు తదితర సంక్షేమ పథకాలను గ్రామాల్లో గ్రామ సభలు పెట్టి లబ్ధిదారులను ఎంపిక చేయాలని కిషన్‌రెడ్డికి ఎంపీపీ సుకన్య విజ్ఞప్తి చేశారు. గృహలక్ష్మి లబ్ధిదారుల ఎంపిక అధికార పార్టీ ఆధ్వర్యంలో జరుగుతోందని ఆరోపించారు. దీంతో కొద్దిసేపు కాంగ్రెస్, బీఆర్ఎస్ శ్రేణుల మధ్య తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. ఎమ్మెల్యే జోక్యం చేసుకొని నచ్చజెప్పగా ఉద్రిక్తత సద్దుమణిగింది. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ సభ్యురాలు జంగమ్మ, పీఏసీఎస్ చైర్మన్ రాజేందర్‌రెడ్డి, గ్రామ సర్పంచ్ విజయలక్ష్మి, ఎంపీటీసీ సభ్యురాలు జ్యోతి నాయక్, తహసీల్దార్ శ్రీకాంత్‌రెడ్డి, బీఆర్ఎస్ మండల అధ్యక్షుడు కర్నాటి రమేశ్‌గౌడ్ పాల్గొన్నారు.

80వ రోజుకు చేరిన దీక్షలు



గట్టుఇప్పలపల్లిలో దీక్షలు చేస్తున్న మహిళలు, జేఏసీ నాయకులు

తలకొండపల్లి: గట్టుఇప్పలపల్లి గ్రామాన్ని మండల కేంద్రంగా ఏర్పాటు చేయాలని జేఏసీ నాయకులు చేపట్టిన రిలే నిరాహార దీక్షలు బుధవారం 80వ రోజుకు చేరుకున్నాయి. ఈ సందర్భంగా జేఏసీ నాయకులు మాట్లాడుతూ దీక్షలు చేస్తున్నాం, ధర్నాలు చేపట్టాం, వినతిపత్రాలు ఇస్తున్నాం. కానీ మా గ్రామాన్ని మండలంగా ఏర్పాటు చేస్తున్నట్లు ఇప్పటి వరకు ప్రభుత్వం ఏలాంటి చర్యలు తీసుకోలేదు అని వాపోయారు. ఇప్పటికైనా అధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి మండలముగా ఏర్పాటు చేయాలని కోరుతున్నారు. కార్యక్రమంలో వైస్ ఎంపీపీ శ్రీనివాసురెడ్డి, దామోదర్, డేవిడ్, రేణురెడ్డి, జగత్‌రెడ్డి, జంగయ్య, వెంకటయ్య, లక్ష్మణరావు, రాజు, రాధాకృష్ణ, పవన్‌వాల్మీకి, ఆంజనేయులు, మల్లయ్య, తిరుతయ్య తదితరులు పాల్గొన్నారు.

సింధుకు సన్మానం



సింధును సన్మానించిన విష్ణువర్ధన్‌రెడ్డి తదితరులు

మంచాల: వైద్య విద్యలో ప్రవేశానికి దేశ వ్యాప్తంగా జరిగిన నీట్ ఫలితాల్లో ఉత్తమ ర్యాంక్ తెచ్చుకుని ఎంబీబీయస్ సీటు సాధించిన సింధు అనే విద్యార్థినిని బుధవారం ఆరుట్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలో సర్పంచ్ విష్ణువర్ధన్‌రెడ్డి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇటీవల దేశ వ్యాప్తంగా నిర్వహించిన మెడికల్ (ఎంబీబీయస్) పోటీ పరీక్షలో ఉత్తీర్ణత సాధించి కొమురం భీం జిల్లా ఆసిఫాబాద్ ప్రభుత్వ మెడికల్ కళాశాలలో సింధు సీటు సంపాదించిందని తెలిపారు.

ఆర్థిక సాయం

సింధు ఉన్నత చదువుల కోసం వీఆర్‌వన్ ఫౌండేషన్ తరుపున రూ.41 వేలు ఆర్థిక సహాయం అందజేసింది. ఈ సందర్భంగా ఆ సంస్థ చైర్మన్ వెంకటేశ్వర రెడ్డి, ప్రధాన కార్యదర్శి డాక్టర్ భిక్షపతి ఆమెను అభినందించారు. మరింత కష్టపడి చదువుకొని ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఉప సర్పంచ్ జంగయ్య, వీఆర్‌వన్ ఫౌండేషన్ సభ్యుడు బాలరాజ్, స్థానిక నాయకులు చంద్రయ్య, శేఖర్, నూకం రాజు, శివ, మాజీ సర్పంచ్‌లు యాదయ్య తదితరులు పాల్గొన్నారు.

ఇళ్ల నిర్మాణాలకు జెడ్పీటీసీ చేయూత



లింగరావుపల్లిలో సిమెంట్ అందజేస్తున్న ట్రస్ట్ సభ్యుడు

తలకొండపల్లి: నిరుపేదల ఇళ్ల నిర్మాణాలకు ఉప్పల చారిటబుల్ ట్రస్టు చైర్మన్, జెడ్పీటీసీ ఉప్పల వెంకటేశ్ సాయంగా నిలుస్తున్నారు. మండల పరిధిలోని లింగరావుపల్లికి చెందిన అంజయ్య ఇంటి నిర్మాణానికి బుధవారం ట్రస్టు సభ్యులు సిమెంట్, స్టీల్, కాంక్రీట్, ఇటుక తదితర సామగ్రిని అందజేశారు. కార్యక్రమంలో మండల కో ఆప్షన్ సభ్యులు ఇమ్రాన్, సర్పంచ్ ఎల్లమ్మ, తిరుపతయ్య, ఉప సర్పంచ్ మణికంఠ, భాస్కర్‌రెడ్డి, అంజిరెడ్డి, శేఖర్‌రెడ్డి, సురేందర్‌రెడ్డి, బాల్‌రెడ్డి, జగన్మోహన్‌రెడ్డి తదితరులున్నారు.

ఆర్థిక సహాయం

కల్వకుర్తి మండలం పంజుగులకు చెందిన ఆశవర్కర్ యాదమ్మ (49) అనారోగ్యంతో బుధవారం మృతిచెందారు. ఉప్పల వెంకటేశ్ బాధిత కుటుంబానికి వ్యక్తిగతంగా రూ.3,000 వేలు అందజేశారు. మండల పరిధిలోని పాతకోటతండాకు చెందిన ముత్యాలీ అనారోగ్యంతో ఇటీవల మృతిచెందింది. బుధవారం సేవాలాల్ మహారాజ్ ఫౌండేషన్ సభ్యులు మృతుడి కుటుంబ సభ్యులను పరామర్శించి సానుభూతి వ్యక్తం చేశారు. ఫౌండేషన్ ద్వారా బాధిత కుటుంబానికి రూ.3,000 వేలు అందజేశారు.

బంగారు తెలంగాణ దిశగా పరుగులు

- అన్ని వర్గాల సంక్షేమానికి ప్రభుత్వం కృషి
- ప్రతి ఎకరాకు సాగునీరు
- మళ్లీ అధికారం మాదే
- ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్

కడ్తాల్: రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం అన్ని వర్గాల సంక్షేమానికి కృషి చేస్తోందని ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ అన్నారు. బుధవారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో రావిచేడ్ గ్రామానికి చెందిన రాములు, వెంకటేశ్, శివకుమార్‌లతో పాటు 20 మంది బీఆర్ఎస్ పార్టీలో చేరారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ తెలంగాణ ప్రభుత్వం చేపడుతున్న సంక్షేమ పథకాలు దేశంలో ఏ రాష్ట్రంలో లేవని తెలిపారు. సీఎం కేసీఆర్ నాయకత్వంలో రాష్ట్రం బంగారు తెలంగాణ దిశగా పరుగులు పెడుతోందన్నారు. రైతుబంధు, రైతుబీమా, బీసీబంధు, దళితబంధు, ఆసరా ఫించన్లు, 24 గంటల ఉచిత విద్యుత్, షాదీముబారక్, కల్యాణలక్ష్మి తదితర పథకాలను అమలు చేస్తోందని తెలిపారు. సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణంతో ప్రతి ఎకరాకు సాగునీరు, ప్రతి ఇంటికి తాగునీరు అందించేందుకు కృషి చేస్తోందని పేర్కొన్నారు. వచ్చే ఎన్నికల్లో రాష్ట్రంలో బీఆర్ఎస్ ప్రభుత్వం ఏర్పాటుకావడం ఖాయమన్నారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ విజితారెడ్డి, సర్పంచ్‌లు లక్ష్మీనర్సింహారెడ్డి, కృష్ణయ్య, రైతుబంధు జిల్లా సభ్యులు శ్రీనివాస్‌రెడ్డి, ఎంపీటీసీలు గోపాల్, చంద్రమౌళి, ఉపసర్పంచ్ వెంకటేశ్, రైతుబంధు గ్రామ అధ్యక్షుడు నర్సింహ, బాలకృష్ణ, జంగయ్య, రమేశ్, బిక్షపతి తదితరులు ఉన్నారు.



జైపాల్‌యాదవ్ సమక్షంలో బీఆర్ఎస్‌లో చేరుతున్న వివిధ పార్టీల నాయకులు

పఠన సామర్థ్యాన్ని పెంచుతున్న 'సాక్షి విద్యార్థి'



సాక్షి విద్యార్థి పత్రికను పదర్శిస్తున్న విద్యార్థుల

ఇబ్రహీంపట్నం: 'సాక్షి విద్యార్థి' పత్రిక విద్యార్థుల్లో పఠన సామర్థ్యాన్ని పెంచేందుకు ఎంతో దోహద పడుతోందని ఇబ్రహీంపట్నం ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు సురేశ్ కొనియాడారు. దాతల సహాయంతో తమ పాఠశాలకు 500 సాక్షి విద్యార్థి కాపీలు వస్తున్నట్లు తెలిపారు. బుధవారం ఆయన మాట్లాడుతూ విద్యార్థుల ఉన్నతికి అవసరమైన అనేక అంశాలు పత్రికలో ప్రచురితమౌతున్నట్లు తెలిపారు. సృజనాత్మక, పాఠనశక్తిని పెంచుతున్నట్లు చెప్పారు. ప్రతి ఏడాది ఈ పత్రికను విద్యార్థులకు అందజేస్తున్నట్లు ఆయన తెలిపారు. విద్యార్థులు సాక్షి విద్యార్థి పేపర్లనూ చూపుతూ ఆనందాన్ని వ్యక్తం చేశారు.

కాంగ్రెస్ పార్టీదే అధికారం

మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి

యాచారం: రాష్ట్రంలో ఎప్పుడు ఎన్నికలు జరిగినా కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని మాజీ ఎమ్మెల్యే మల్‌రెడ్డి రంగారెడ్డి ధీమావ్యక్తం చేశారు. మండలంలోని అయ్యవారిగూడ గ్రామంలో వివిధ పార్టీలకు చెందిన 20 కుటుంబాలు బుధవారం రంగారెడ్డి సమక్షంలో కాంగ్రెస్‌లో చేరాయి. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తెలంగాణలో కాంగ్రెస్ అధికారంలోకి వస్తుందని అన్ని సర్వేలు చెబుతున్నాయని తెలిపారు. బీఆర్ఎస్, బీజేపీ ప్రభుత్వాల ప్రజా వ్యతిరేక విధానాలపై రాజీలేని పోరాటం చేయాలని పార్టీ శ్రేణులకు పిలుపునిచ్చారు. గ్రామాల్లో పార్టీ బలోపేతమే లక్ష్యంగా కృషి చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో పీసీసీ ప్రధాన కార్యదర్శి మధుసూదన్‌రెడ్డి, యాచారం వైస్ ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి, మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, అయ్యవారిగూడెం గ్రామ సర్పంచ్ గంగాలచ్చిరాం, రామకృష్ణ, జంగయ్య, వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.

ఎమ్మెల్యేకు వినతి

ఆమనగల్లు: ఆమనగల్లు మండలం పోలెపల్లి, సింగంపల్లి, చెన్నంపల్లి, కొత్తకుంటతాండలలో సీసీ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యే జైపాల్ యాదవ్‌ను పోలెపల్లి ఎంపీటీసీ సభ్యులు దోనాదుల కుమార్ కోరారు. బుధవారం హైదరాబాద్‌లో జైపాల్‌యాదవ్‌ను కుమార్, సింగిల్‌విండో వైస్ చైర్మన్ సత్యం, కొత్తకుండతాండ ఉపసర్పంచ్ జాన్యానాయక్ తదితరులు కలిశారు. ఈ సందర్భంగా సీసీ రోడ్లు, మురుగు కాలువల నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని ఎమ్మెల్యేకు వినతిపత్రం అందజేశారు. ఈ కార్యక్రమంలో నాయకులు లాలయ్య, నారయ్య, శ్రీరాములు, వెంకటయ్య, యాదయ్య, అంజయ్య, భీమ్లా నాయక్, యాదయ్యగౌడ్, కృష్ణయ్య, శేఖర్, సైదులు తదితరులు పాల్గొన్నారు.

మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం



మోదీ చిత్రపటానికి క్షీరాభిషేకం చేస్తున్న బీజేపీ నాయకులు

ఇబ్రహీంపట్నం: మహిళా బిల్లును కేంద్ర ప్రభుత్వం పార్లమెంట్‌లో ప్రవేశపెట్టడాన్ని స్వాగతిస్తూ బుధవారం ఇబ్రహీంపట్నంలో ప్రధాని నరేంద్ర మోదీ చిత్రపటానికి బీజేపీ మహిళా మోర్చా ఆధ్వర్యంలో క్షీరాభిషేకం నిర్వహించారు. ఆ సంఘం నాయకురాలు శ్వేతా, పార్టీ నేతలు తదితరులు పాల్గొన్నారు.

మున్సిపాలిటీ అభివృద్ధికి రూ.12.64 కోట్లు



వంతెన నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న ఎమ్మెల్యే తదితరులు

అబ్దుల్లాపూర్‌మెట్: పెద్దఅంబర్‌పేట మున్సిపాలిటీలో పలు అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే మంచిరెడ్డి కిషన్‌రెడ్డి శ్రీకారం చుట్టారు. పురపాలక సంఘం పరిధిలో రూ.12.64 కోట్లతో చేపడుతున్న అభివృద్ధి పనులకు ఎమ్మెల్యే, చైర్‌పర్సన్ స్వప్న, వైస్ చైర్‌పర్సన్ సంపూర్ణ, కమిషనర్ రవీందర్‌రెడ్డిలతో కలిసి బుధవారం శంకుస్థాపన చేశారు. పెద్దఅంబర్‌పేట చెక్‌పోస్ట్ నుంచి సాగర్ రోడ్డు వెళ్లే దారిలో చాకరి వాగు, చెన్న వాగు వద్ద రూ.5.45 కోట్లతో వంతెన, రూ.4.50 కోట్లతో పెద్దఅంబర్‌పేట– పసుమాముల రోడ్డు విస్తరణతో పాటు బీటీ రోడ్డు నిర్మాణం, కుంట్లూర్‌లో రూ.1.31 కోట్లతో సీసీ రోడ్డు, వరద నీటి కాలువపై వంతెన, తట్టిఅన్నారంలో పలు కాలనీల్లో రూ.1.38 కోట్లతో సీసీరోడ్ల నిర్మాణ పనులకు శంకుస్థాపన చేశారు. అనంతరం కిషన్‌రెడ్డి మాట్లాడుతూ నియోజకవర్గంలోని నాలుగు మున్సిపాలిటీలకు హెచ్ఎండీఏ ద్వారా అధిక నిధులు మంజూరు చేయించి ఎన్నో అభివృద్ధి పనులు పూర్తి చేసినట్లు పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్లు కృష్ణారెడ్డి, విద్యావిజయేందర్‌రెడ్డి, అనురాధ, మురళీధర్‌రెడ్డి, జయశ్రీ, కృష్ణారెడ్డి, మణెమ్మ, సుజాతతో పాటు వివిధ కాలనీల సంక్షేమ సంఘాల నాయకులు, అధికారులు పాల్గొన్నారు.

'గ్యారంటీ'తో కాంగ్రెస్‌కు పూర్వ వైభవం

వైస్ ఎంపీపీ శ్రీనివాస్‌రెడ్డి



ప్రచారం నిర్వహిస్తున్న శ్రీనివాస్‌రెడ్డి తదితరులు

యాచారం: ఏఐసీసీ నాయకురాలు సోనియాగాంధీ ప్రకటించిన గ్యారంటీ కార్డుతో రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని మండల పరిషత్ ఉపాధ్యక్షుడు శ్రీనివాస్‌రెడ్డి ధీమా వ్యక్తం చేశారు. గ్యారంటీ కార్డుపై బుధవారం మంతన్‌గౌరెల్లి, కేసీతాండల్లో ఇంటింటికి తిరిగి కాంగ్రెస్ శ్రేణులు విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పార్టీ అధికారంలోకి వస్తేనే పేదలకు మేలు జరుగుతుందని అన్నారు. బీఆర్ఎస్ ప్రభుత్వంలో అమలు చేసే సంక్షేమ పథకాలు ఆ పార్టీ కార్యకర్తలకే దక్కుతున్నాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ రాచర్ల వెంకటేశ్వర్లు, మాజీ వైస్ ఎంపీపీ రామకృష్ణ, పీఏసీఎస్ మాజీ చైర్మన్ సుదర్శన్‌రెడ్డి, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు నర్సింహ, మంతన్‌గౌరెల్లి ఎంపీటీసీ సభ్యురాలు జ్యోతినాయక్, మాజీ ఎంపీటీసీ అరవింద్‌నాయక్, యాదయ్యగౌడ్, అమృతాసాగర్, నారాయణరెడ్డి, లక్ష్మారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎస్సీ వర్గీకరణకు చట్టబద్ధత కల్పించాలి



తలకొండపపల్లిలో ధర్నా చేస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

తలకొండపల్లి: బీజేపీ ప్రభుత్వం పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లును ప్రవేశపెట్టాలని ఎమ్మార్పీఎస్ జిల్లా కార్యదర్శి కిరణ్ డిమాండ్ చేశారు. పార్లమెంట్‌లో ఎస్సీ వర్గీకరణ బిల్లు పెట్టాలని డిమాండ్ చేస్తూ బుధవారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మండల కేంద్రంలో ఎమ్మార్పీఎస్ నాయకులు ధర్నా, రాస్తారోకో నిర్వహించారు. ఈ సందర్భంగా కిరణ్ మాట్లాడుతూ అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లోనే ఎస్సీ వర్గీకరణ బిల్లుకు చట్టబద్ధత కల్పించి మాదిగలకు న్యాయం చేస్తామని హామీ ఇచ్చిన కేంద్ర ప్రభుత్వం మాట తప్పిందని ఆరోపించారు. కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాములు, చెన్నయ్య, శివరాజ్, సురేశ్, జగన్, శశి, బన్నీ, వినయ్, తిరుపతి, సందీప్, కృష్ణ, యాదయ్య, శ్రీశైలం, విజయ్, కిరణ్, ప్రహ్లాద్, వంశీ, పోచయ్య, గణేశ్, రమేశ్, మల్లేశ్, తదితరులు పాల్గొన్నారు.

బీఆర్ఎస్‌తోనే అభివృద్ధి



సీసీ రోడ్డు పనులను ప్రారంభిస్తున్న రాధమ్మ

ఆమనగల్లు: ఆమనగల్లు మున్సిపాలిటీ అభివృద్ధి బీఆర్ఎస్‌తోనే సాధ్యమని జిల్లా గ్రంథాలయ సంస్థ డైరెక్టర్, ఆమనగల్లు మున్సిపాలిటీ కౌన్సిలర్ రాధమ్మ అన్నారు. మున్సిపాలిటీ అభివృద్ధికి ఎమ్మెల్యే జైపాల్‌యాదవ్ ప్రాధాన్యత ఇస్తున్నారని చెప్పారు. ఆమనగల్లు పట్టణంలోని బీసీ కాలనీ, సంకటోనిపల్లి గ్రామంలో రూ.30 లక్షలతో నిర్మించే సీసీ రోడ్డు నిర్మాణ పనులను బుధవారం ఆమె ప్రారంభించారు. ఈ సందర్భంగా రాధమ్మ మాట్లాడుతూ మున్సిపాలిటీ అభివృద్ధికి ప్రభుత్వం టీయూఎఫ్ఐడీసీ ద్వారా రూ.15 కోట్లు మంజూరు చేసిందని తెలిపారు. సీసీ రోడ్ల నిర్మాణంలో నాణ్యత ప్రమాణాలు పాటించాలని, సకాలంలో పూర్తి చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ శ్యాంసుందర్, మార్కెట్ డైరెక్టర్ రమేశ్, బీఆర్ఎస్ నాయకులు వెంకటయ్య, వెంకటేశ్, గణేశ్, బాలయ్య, కిరణ్, ఎల్లయ్య, శ్రీను, లక్ష్మమ్మ, అలివేలు, జంగమ్మ, గౌసియాబేగం, అచ్చమ్మ తదితరులు పాల్గొన్నారు.

ఉపాధి పనులపై సామాజిక తనిఖీ చేయరా?



ఉపాధి హామీ సామాజిక తనిఖీ సమావేశంలో పాల్గొన్న అధికారులు

ఇబ్రహీంపట్నం: ఉపాధి హామీ పథకం కింద అటవీ, పంచాయతీరాజ్ శాఖల ద్వారా చేపట్టిన పనులపై ఎందుకు సామాజిక తనిఖీ చేయడం లేదని సీపీఎం నేతలు ప్రశ్నించారు. బుధవారం మండల పరిషత్ కార్యాలయ అవరణలో మండల ఉపాధి హామీ సామాజిక తనిఖీపై సమావేశాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా సీపీఎం నాయకులు సామేల్, జంగయ్య మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఉపాధి పనులల్లో అవకతవకలు జరిగాయని ఆరోపించారు. ఈ పథకం ద్వారా అటవీ శాఖ నర్సరీలు, పంచాయతీరాజ్ శాఖ ఆధ్వర్యంలో సీసీ రోడ్లు తదితర పనులు చేసినా వాటి రికార్డులను, సోషల్ ఆడిట్ పరిగణలోకి ఎందుకు తీసుకోవడంలేదని ప్రశ్నించారు.

అధికారుల వివరణ

గ్రామ సభలు జరిగాయని, సోషల్ ఆడిట్ రిపోర్టుల తనిఖీ దాదాపు పూర్తి చేశామని, ఇప్పుడు తిరిగి సోషల్ ఆడిట్ చేయడం కుదరదని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారులు తెలిపారు. కాగా 2021 డిసెంబర్ 1వ తేదీ నుంచి 2023 మార్చి 31 వరకు 8. 53 కోట్ల ఉపాధి హామీ పనులు జరిగాయని, కూలీలకు రూ.4 కోట్ల 37 వేలు చెల్లించామని అధికారులు తెలిపారు.

జై.. జై.. గణేశా



ఆమనగల్లులోని గణనాథునికి పూజలు చేస్తున్న భక్తులు



అబ్దుల్లాపూర్‌మెట్: నిమజ్జన కార్యక్రమంలో పాల్గొన్న ప్రజలు

వినాయక చవితి వేడుకలు అంగరంగ వైభవంగా జరుపుకుంటున్నారు. నవరాత్రుల సందర్భంగా వీధుల్లో వెలిసిన మండపాల వద్ద సందడి నెలకొంది. విభిన్న ఆకృతుల్లో ఏర్పాటు చేసిన గణపతి విగ్రహాలు భక్తులను విశేషంగా ఆకట్టుకున్నాయి. జై గణేశా.. జైజై గణేశా అంటూ యువకులు, మహిళలు, చిన్నారులు మండపాల వద్ద సందడి చేస్తున్నారు. భక్తిశ్రద్ధలతో గణనాథుడికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఉండ్రాళ్లను నైవేద్యంగా సమర్పించి మొక్కులు తీర్చుకుంటున్నారు.



ద్వారకా షిర్డీ సాయిబాబ ఆలయంలో కొలువైన గణేశుడు



కడ్తాల్: పూజలు నిర్వహిస్తున్న భక్తులు